## పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు


పోచమ్మ బోనాల ఊరేగింపులో హరీష్‌రావు

చిన్నకోడూరు, మే 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ములకల వజ్రవ్వ కుంటయ్య, నాయకులు కూర మాణిక్య రెడ్డి, రాధాకృష్ణశర్మ, ములకల మల్లేశం, కనక రాజు, కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రామాయంపేటలో ఘనంగా లోన్ మేళా..

-మహిళా సంఘాలకు రూ.2.18 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ

రామాయంపేట, మే 29 ప్రభాతార్త : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళావారోత్స వాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం రామాయంపేట పురపాలక సంఘంలో మహిళావారోత్స వాల్లో భాగంగా లోన్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సి పల్ చైర్‌పర్స న్ గజవాడ లావణ్యనాగరాజు, వైస్‌చైర్‌పర్స న్ పోచమ్మల నవనీతగణేష్ చేతుల మీదుగా 19 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 2కోట్ల 18లక్షల విలువైన బ్యాంకు రుణాల చెక్కులను మహిళాసంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సి లర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా టిఎంసి సునీత, మహిళా సంఘ సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్స న్లు మర్కు లావణ్య, రజిత, వసంత, శ్రీలత (టిఎల్ఎఫ్ ఆర్పీ), స్వాతి, స్రవంతి, విజయశ్రీ, రోహిణి, ఆర్.లావణ్య, కవిత, తరంగిణి, ఆర్. స్రవంతి, బాల్‌లక్ష్మి   మ్మతో పాటు మహిళాసంఘాల ప్రతినిధులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


గోదాంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

మిరుదొడ్డి, మే 29, ప్రభాతవార్త : జిల్లాలో రైతులు ఇబ్బంది గురికాకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు అన్నివిధాల ప్రయత్నాలు చేస్తున్నామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. శుక్రవారం ఆమె దౌల్తాబాద్‌లోని సిడబ్ల్యుసి గోదాం, మిరుదొడ్డి మండలంలోని అల్వాల్‌లోగల ఆధునిక మార్కెట్ కమిటీ గోదాం, కొండపాకలోని గోదాంలను కలెక్టర్ హైమావతి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని, వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తులా పనిచేస్తున్నారని తెలిపారు. మిల్లులలో స్థల కొరత కారణంగా దిగుమతి ఆలస్యం జరుగుతుందని సమస్యను పరిష్కరించడానికి కొనుగోలు వేగవంతం చేయడానికి ఆయా మండలాలలో స్థానికంగా ఉన్న పలు గోదాంలను పరిశీలించడం జరుగుతుందన్నారు. దౌల్తాబాద్‌లోని సిడబ్ల్యుసి గోదాంలో ఉన్న కొంత శనిగల ధాన్యాన్ని పక్కన గల మక్కల గోదాంలో మార్చేలా చర్యలు తీసుకోవాలని డిఎం మార్కెటింగ్ నాగరాజును ఫోన్‌లో ఆదేశించారు. గోదాం మొత్తం వరి దిగుమతికి అనుకూలంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. మిరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలోని గోదాం మీద రేకుల షిటింగ్ గ్యాప్ లేకుండా చేసి గోదాంను ఉపయోగంలోకి తీసుకరావాలని తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. కొండపాక మండల కేంద్రంలోని గోదాంలో చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేసి స్థానిక సెంటర్‌ల నుంచి వరి ధాన్యం దిగుమతి చేయించాలని తహశీల్దార్ మల్లికార్జున్‌ను ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేశాం...**

కొండపాక, మే 29, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ కె. హైమావతి అన్నారు. శుక్రవారం కొండపాక మండలంలోని గోదాంలను అమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుందన్నారు. మిల్లుల్లో స్థలం కొరత కారణంగా దిగుమతి ఆలస్యం అవుతుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గోదాంలను పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. కొండపాకలోని గోదాంలో చెత్త చెదారం లేకుండా శుభ్రంచేసి స్థానిక సెంటర్‌లనుండి ధాన్యం దిగుమతి చేయించాలని తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డిని ఆమె అదేశించారు. అకాల వర్షాల బారినపడి ధాన్యం తడవకుండా కొనుగోలు సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అమె రైతులకు బరోసా ఇచ్చారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంప శ్రీనివాస్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:


ఉపాధ్యక్షులుగా నియామకం పత్రం అందుకుంటున్న గంప శ్రీనివాస్

ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు రావాల్సి న అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ నూతన ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన గంప శ్రీనివాస్‌ను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియ మిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాద్ చింతల్‌బస్తీలోని కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షు లుగా నియామకమైన గంప శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాల్లో పోటీచేయడానికి ముందుకు వచ్చే వైశ్య నాయకులకు, వారి స్థాయికి తగ్గట్టు టికెట్టు ఇప్పించేలా రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తా నన్నారు. పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత చదువు లకు, స్వయం ఉపాధికి ఆర్థిక సహకారం అందించ డానికి కృషి చేస్తానని తెలిపారు. గంప శ్రీనివాస్ నియామకంపట్ల నాయకులు తణుకు ఆంజ నేయులు, సముద్రాల హరినాథ్, డాక్టర్ మంకాల నవీన్‌కుమార్, యాసాల వెంటక్ లింగం, కాసం నవీన్‌కుమార్, లింగమూర్తి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి, సమాజానికి నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామితులైన గంప శ్రీనివాస్ అందిస్తున్న విశేష సేవలను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కొనియాడారు. వైశ్యులు సంక్షేమానికి శ్రీనివాస్ ఎల్లప్పుడే ముందుంటారని ఆయన సేవలను గుర్తించి బాధ్యతాయుతమైన పద విని అప్పగించినట్లు ఆయన వివరించారు. కార్య క్రమంలో మంకాల నాగరాణి, హేమలత, మంకాల నగేష్, మాధవి, చంద్రశేఖర్, గంప కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, పుల్లూరు శివకుమార్, హరికిరణ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం

చిలిపిచెడ్, మే 29 ప్రభాతవార్త : ఉపాధి హామీ పనులు పాత పద్ధతిలో చట్టంగా కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం చిలిపిచెడ్ మండలం అజ్జమరి గ్రామంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.మల్లేశంతో కలిసి ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర లో భాగంగానే చట్టం పేరుమార్చి నిధుల కోత విధిం చిందన్నారు. రెండు పూటల ఫోటో పద్ధతి వ్యవసాయ కూలీలను అవమానపరిచే విధంగా తయారైందన్నారు. అజ్జమరి గ్రామంలో చాలా మందికి చేసిన పని వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నూతన జాబ్ కార్డులు మంజూరు కావడం లేదని విమర్శించారు. జాబ్‌కార్డ్ మంజూరు, ఇతర మార్పులు జిల్లా స్థాయి అధికారులకు పవర్స్ ఇవ్వడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని మల్లేశం దుయ్యబట్టారు. పేదలకు వరంగా ఉన్న ఈ చట్టాన్ని కార్పొరేట్ కంపెనీల కోసం రద్దుచేసే కుట్రలను సిపిఎం ఖండిస్తుందన్నారు. ఈచట్టం కాపాడుకోవడానికి ప్రజాసంఘాలు, కూలీలు ఉద్యమించాల్సి న అవసరం ఏర్పడిందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి జూన్ 5వ తేదీన చిలిపిచెడ్ ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి. ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సందర్భంగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని, సకాలంలో కాంట వేసిన ధాన్యాన్ని లిఫ్ట్ చేయడం లేదన్నారు. ఇటీవల పడిన వర్షాలకు, ధాన్యం తడిసి పోయిందన్నారు. తక్షణమే సమస్య పరిష్కారం కానట్లయితే, శనివారం నాడు మండల కేంద్రానికి ధర్నాకు వెళ్లాలని రైతులు తీర్మానించారు.

# చిన్నారుల మెదడు వికాసం ప్రత్యేక కార్యక్రమం

**మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకాహారం**
**తల్లిదండ్రుల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్**


సమావేశంలో మాట్లాడుతున్న మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ అనితా రామచంద్రన్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ అనితా రామ చంద్రన్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ సెక్టార్ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక బాల్య వికాసం(ఈసిడి) కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఏర్పాటుచేసిన బాలనేగి పెయింటింగ్స్, పిల్లల అభ్యాసానికి అనుకూలంగా రూపొందించిన విద్యా వాతావరణం, ఆటల ద్వారా నేర్చుకునే విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల మెదడు వికాసం, ప్రీ-స్కూల్ విద్య, స్కూల్ రెడినెస్ మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకాహారం తల్లిదండ్రుల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద ఈసిడి కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఇండోర్, అవుట్ డోర్ ఆటలు, కథలు, పాటలు, సృజనాత్మక కార్యకలాపాలు, స్కూల్ రెడినెస్, గర్భిణీలు, బాలింతలకు తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలు చిన్నారుల సమగ్ర వికాసానికి దోహదపడేలా విజయవంతంగా సాగినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపనులకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే

**-నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**


అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మే 29, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఈరోజు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నూత నంగా నిర్మించిన సిసిరోడ్డును ఘనంగా ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్నిరంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే లింగాపూర్ గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధిపనులను వేగవంతం చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో లింగాపూర్ గ్రామానికి మరిన్ని నిధులు మంజూరుచేసి, అభివృద్ధిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణిహనుమండ్లు, పంచాయతీపాలకవర్గం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహిర్ అలీ, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, మండలపరిధిలోని వివిధశాఖల అధికారులు, సంజీవులు, గోస్కె సురేష్, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, పెద్దసంఖ్యలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ఎమ్మెల్యే...**

నారాయణఖేడ్ నియోజకవర్గం రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతిరైతు పండించిన వరి చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్పష్టంచేశారు. మండలపరిధిలోని లింగాపూర్‌గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా కొనుగోలుకేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను, ధాన్యం నాణ్యతను పరిశీలించి, అక్కడికి వచ్చిన రైతులతో నేరుగామాట్లాడి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్దతుధరను సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలుకేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల మౌలికవసతులు (తాగునీరు, నీడ, టార్పాలిన్లు) అందుబాటులో ఉంచాలని, తరుగుపేరుతో రైతులను ఇబ్బందిపెడితే సహించేది లేదని, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు జరగాలని అధికారులను, మిల్లు యజమానులను హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశవేడుకల్లో ఎమ్మెల్యే...**

అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటికలను సాకారం చేయడమే ఇందిరమ్మప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మున్సి పల్ పట్టణపరిధిలోని 8వ వార్డుకుచెందిన లబ్ధిదారు గులాన్గారి అనితరాములు దంపతుల నూతన ఇందిరమ్మగృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పండరిరెడ్డి మాజీ ఎంపిటిసి, మహేష్‌చౌహాన్ కౌన్సి లర్, నర్సింలు మాజీ కౌన్సి లర్, విఠల్, స్థానిక మున్సి పల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డుప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బైక్ కొనివ్వలేదన్న కోపంతో

## భార్య హత్య.. భర్త ఆత్మహత్య

కొండాపూర్, మే 29 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు భార్యను హత్య చేసి అనంతరం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఎస్ఐ సోమేశ్వరి కథనం ప్రకారం.. మారేపల్లి గ్రామానికి చెందిన దాసరి అంజయ్య(25), భార్య దాసరి యాదమ్మ(20)తో కలిసి రాంపూర్ తండా రోడ్డుకు సమీపంలోని ఓ మామిడి తోటలో నివాసం ఉంటున్నాడు. వీరికి 11 నెలల క్రితం వివాహం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 1.30గంటల సమయంలో బైక్ కొనివ్వలేదన్న కోపంతో అంజయ్య భార్య యాదమ్మకు ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడూ చీరతో మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతురాలి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. డీఎస్పీ సత్తయ్య, సీఐ సుమన్ కుమార్ చేరుకొని సంఘటనలు పరిశీలించారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో గడ్డి దగ్ధం..

నారాణఖేడ్, మే 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో శుక్రవారం బొలెరో వాహనంలో పీర్లతండాకు చెందిన రైతు రాజు పశువుల మేతకోసం తుర్కపల్లికిచెందిన రైతు భూపాల్‌రెడ్డి నుంచి గడ్డిమోపులను ఖరీదు తీసుకొని బొలెరో వాహనంలో తరలిస్తుండగా డ్రైవర్ విద్యుత్ తీగలను గమనించకుండా బండిని తోలడంతో అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి బొలెరో వాహనంలో ఉన్న గడ్డి కాలిపోవడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు పక్కనే బోర్‌మోటర్ ఆన్ చేసి గడ్డిమోపులను కింద పడేయడంతో వాహనానికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే గడ్డి మొత్తం దగ్ధమైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే రూ.10 వేల మేర ఆస్తినష్టం సంభవించినట్లు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాయపడిన గుడ్లగూబను కాపాడిన యువకుడు


గుడ్లగూబను రక్షించిన యువకుడు రాథోడ్ రవి

సిర్గాపూర్, మే 29 ప్రభాతవార్త : గాయపడిన గుడ్లగూబను గిరిజన యువకుడు కాపాడాడు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని రూప్లాతండాకు చెందిన రాథోడ్ రవి పొలంలో జెసిబి సహాయంతో పనులు చేసుకుంటున్న తరుణంలో ఓ గుడ్లగూబ ఎగురు కుంటూ వచ్చి జెసిబి బకెట్‌కు తగిలి గాయాలకు గురైంది. అది గమనించిన రాథోడ్ రవి ఆకుపసరుతో గుడ్లగూబకు చికిత్స చేసి ఆహా రం, నీరు అందించారు. గాయాలకు గురై చికిత్స అందుకున్న గుడ్లగూబను అటవీశాఖ అధికారులకు అందచేస్తానని రాథోడ్ రవి పేర్కొన్నారు.

## తహసీల్దార్ ఎదుట 11 మంది బైండోవర్

బెజ్జంకి, మే 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను శుక్రవారం పోలీసులు సీజ్ చేశారు. ఇసుకను అక్రమంగా డంపు చేసిన 11 మందిని తహసీల్దార్ శ్రీకాంత్ ఎదుట బైండోవర్ చేశారు. ఇసుక అక్రమ రవాణా చేసిన డంపు చేసిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న దృశ్యం

# మెదక్ మున్సిపల్ నిర్లక్ష్యం .. ప్రజలపై అధిక భారం..!!

* రోజు ప్రతి వాహనానికి 6 కి.మీల అధిక భారం
* ఇష్టారీతిన తీర్మానంతో నిధుల దుర్వినియోగం
* దేశవ్యాప్తంగా పెట్రోల్, వినియోగం తగ్గిస్తే.. భిన్నంగా మెదక్ మున్సిపల్ తీరు..!!
* గతంలో కంటే ఎక్కువ బిల్లులు చెల్లింపు
* ఎవరి ప్రయోజనం కోసం తీర్మానాలు?

సంగారెడ్డి బ్యూరో, మే 29, ప్రభాతవార్త :
కొత్తగా కొలువుదీరిన ఏ పాలక వర్గం అయినా ప్రజల సొమ్ము ఆదా చేస్తూ మున్సి పల్ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తోంది. జిల్లా కేంద్రమైన మెదక్ మున్సి పల్ కొత్త పాలక వర్గం మార్గం అందుకు భిన్నంగా ఉంది. ప్రజల ప్రయోజనం కన్నా తమ స్వప్రయోజనలే ముఖ్యం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆ దిశగానే ప్రజలపై భారం మోపే తీర్మానాలు చేస్తూ ప్రజా వ్యతిరేక పాలక వర్గంగా మారింది. వివరాల్లోకి వెళితే... దేశ వ్యాప్తంగా పెట్రోల్, డిజిల్ సంక్షోభంతో పొదుపు మంత్రాన్ని అమలుచేస్తోంది. కానీ మెదక్ మున్సి పల్ పొదుపు సంగతి అటుంచితే.. గతంలో కంటే ఎక్కువ ఉపయోగిస్తూ పెట్రోల్ డీజిల్ భారాన్ని ప్రజల నెత్తిన మోపుతుంది. మెదక్ మున్సి పల్ లో మొత్తం 25 వాహనాలు ఉన్నాయి. ఇందులో చెత్త సేకరణకు ట్రాక్టర్‌లతోపాటు ఆటోలు ఉన్నాయి. ఇవే కాకుండా 22 మంది వార్డ్ ఆఫీసర్స్‌కు బైక్ పెట్రోల్ సైతం మున్సి పల్ భరిస్తుంది. వీటి అన్నిటికీ కలిపి నెలకు దాదాపుగా 3 నుంచి 4 లక్షల వరకు ఖర్చు అవుతుంది.

### ఎవరి ప్రయోజనం కోసం తీర్మానం...?

ఇప్పటివరకు మెదక్ మున్సి పల్‌కు సంబంధించిన అన్ని వాహనాలకు పెట్రోల్, డీజిల్ మున్సి పల్ ఆఫీస్ పక్కనే ఉన్న ఒక పెట్రోల్ బంకులో ఖాతా తెరిచి వారికి మున్సి పల్ నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించే వారు. అయితే కొత్త పాలక వర్గం కొలువుదీరి నిర్వహించిన రెండవ సమావేశంలోనే పెట్రోల్, డీజిల్ కొనుగోలు కోసం ఇప్పటి వరకు తీసుకునే పంపునుంచి కాకుండా మంబోజిపల్లిలోని మరో పెట్రోల్‌బంకుకు తమ ఖాతాని మార్చినట్టు తీర్మానం చేశారు. కొంత మంది కౌన్సి లర్‌లు దీన్ని వ్యతిరేకించినప్పటికీ మెజారిటీ ఉండటంతో తీర్మానాన్ని ఆమోదించారు. దీనివల్ల పెట్రోల్ డీజిల్‌కోసం ఒక్కో వాహనం వెళ్లి రావడానికి దాదాపుగా 8 కి.మీ.లు ఎక్కువ అవుతుంది. ట్రాక్టరు కానీ ఆటోలు లీటర్‌కు మైలేజ్ తక్కువ వస్తాయి. దానికి తోడు అన్ని పాత వాహనాలు కావడంతో మైలేజ్ మరింత తక్కువ ఇస్తాయి.

దీంతో పాలకులు తమ స్వార్థం కోసం చేసిన తీర్మానంతో నెలకు రూ. 30 వేల నుంచి 40 వేల రూపాయల వరకు ఎక్కువ అవుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అవసరాలను బట్టి పెట్రోల్, డీజిల్ వినియోగం పెరుగుతుంది. అంటే ప్రజలపై పడే భారం మరింత పెరుగుతుంది. మున్సి పల్ ఆదాయాన్ని పెంచుకోవాల్సి న అవసరం ఉందని చెప్తూ ప్రజల ముక్కు పిండి వసూలుచేసే పన్నులతో పాలకుల నిర్లక్ష్యంతో ఇలా వృధా చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ఉద్యమం తప్పదు

**కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు**

ప్రజలపై భారాన్ని మోపే ఇలాంటి నిర్ణయాలన్నీ వెంటనే వెనక్కి తీసుకోవాలి. మేము ముందు నుంచే ఆ తీర్మానాన్ని వ్యతిరేకించాం. అధికార పక్షం నాయకులు కేవలం తమ స్వార్థం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే నిర్ణయాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోం. వెంటనే అ తీర్మానాన్ని రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు.

### నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ స్పందించాలి

**కౌన్సిలర్ బట్టి ఉదయ్**

మున్సి పల్ ఆదాయాన్ని పట్టణాభివృద్ధికి కేటాయించాలని, ఇలా తమ సంక్షేమం కోసం నిధులు దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక తీర్మానాన్ని వెంటనే రద్దుచేయాలి. ఖర్చులు పెంచుతూ మున్సి పల్ నిధుల వృధా చేయడం తగదు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. ఈ అంశంపై మెదక్ మున్సి పల్ చైర్‌పర్స న్ కానుగు రాధిక భూపతి రాజ్‌ని వివరణ కోరగా... పెట్రోల్, డీజిల్ బిల్లులు తొందరగా చెల్లించాలని పాత పెట్రోల్ బంక్ వారు ఒత్తిడి చేయడంతో.. సౌలభ్యం కోసం మరో పంపుకు మార్చడం జరిగిందని తెలిపారు. బిల్లు చెల్లింపునకు ప్రతి నెల 15, 16 తేదీ అవుతుందని, కానీ పెట్రోల్ పంపువాళ్లు 10వ తేదీలోగా ఇవ్వాలని చెప్పడం వల్లే తీర్మానం చేసి మార్పు చేశామని తెలిపారు.

### 6వ తేదీనే బిల్లు చెల్లించడంలో ఆంతర్యమేమిటో....?

కాగా కొత్తగా మార్పు చేసిన పెట్రోల్ పంపుకు మాత్రం గత నెల 6 వ తేదీన బిల్లులు చెల్లించారు. ఇందులో ఆంతర్యం ఏమిటో....? పాలకులకే తెలియాలి. ఏది ఏమైనప్పటికీ పట్టణ పరిధిలోని ఎన్నో పంపులు ఉన్నప్పటికీ, పట్టణ శివారులోని అదే పెట్రోల్ బంకుకు మార్చడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిధుల దుర్వినియోగంతో పాటు అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ వినియోగం పై జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.





మున్సిపల్ కార్యాలయం



షాపును తనిఖీ చేస్తున్న మండల టాస్క్ ఫోర్స్ కమిటీ

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**కౌడిపల్లి, మే 29, ప్రభాతవార్త:**
రైతులకు కల్తీవిత్తనాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ మండల కమిటీ హెచ్చరించింది. శుక్రవారం కౌడిపల్లిలోగల ఫర్టిలైజర్ షాపులను టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులైన తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎస్సై అమరేందర్‌రెడ్డి, ఎడిఎ పుణ్యవతి తనిఖీలు నిర్వహించారు. ముందుగా షాపుల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్స్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎడిఎ పుణ్యవతి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను, పురుగుమందులను సకాలంలో అందించాలన్నారు. యూరియా డైవర్సిఫికేషన్స్‌లో భాగంగా నాగుసాన్‌పల్లిలో లక్ష్మీసాయి కోళ్ల పెంపకం యూనిట్‌ను తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి స్వప్నజాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడిస్తే ఆందోళన పడవద్దు : ఎమ్మెల్యే

**పాపన్నపేట, మే 29, ప్రభాతవార్త:**
తడిసిన ధాన్యాన్ని బాయల్డ్ మిల్లులకు తరలించి మద్దతుధర ప్రభుత్వం చెల్లిస్తుందని, అన్నదాతలు అధైర్యపడవద్దని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 1 కోటి 4లక్షల పన్నెండువేల అరవైనాలుగు రూపాయల చెక్కులు, సిఎంఆర్‌ఎఫ్ పత్రాల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ సతీష్ అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్యే రోహిత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను, పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, సర్పంచ్ పావనిగౌడ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్, ఏగొండ, శ్రీశైలం అప్ప, రజితరాజశేఖర్, భాగ్యమ్మ, పద్మ, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు భూమయ్య, సతీష్, మహేష్, కిష్టయ్య, ప్రవీణ్, శివయ్య, ప్రసాద్, బిక్షపతి, సత్యనారాయణతోపాటు ఎంపిడిఓ విష్ణువర్ధన్, ఆర్ఐ సత్తుస్వామి, లబ్దిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : సర్పంచ్

**కొండపాక, మే 29 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిందని ముద్దాపూర్ సర్పంచ్ తూం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికిచెందిన పోగుల దనంజ య్య, రామయ్యలకు సిఎ సహాయనిధి చెక్కులను అందించి అయన మాట్లాడారు. సిఎంఆర్‌ఎఫ్ మంజూరికి సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మె ల్యే తూంకుంట నర్సా రెడ్డికి, జిల్లా ఇంచార్జిమంత్రి వివేక్ వెంకటస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనవెంట ఉపసర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు ఫరీష్, సరితా మహెష్, ప్రశాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రైతులతో రాజకీయం చేస్తున్నారు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్**



విలేకరులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్

**బెజ్జంకి, మే 29, ప్రభాతవార్త:**
మానకొండూరు ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీసెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అర్థంపర్థం లేకుండా ఆరోపణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ హెచ్చరించారు. బెజ్జంకి మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అహంకార, అసత్య వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీఎమ్మెల్యే తమపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాటలునమ్మి రైతులు, ప్రజలు మోసపోవద్దన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, రోడ్డ మల్లేశం, శానగొండ శ్రవణ్, కొంకటి రాములు, బొనగం రమేష్, ఎలిగే సతీష్, ఇష్కిళ్ల ఐలయ్య, ఆడుకానీ నర్సింగం, పురుమ నారాయణరెడ్డి, ఐలేని మహేందర్‌రెడ్డి, ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, గుబిరే కిషన్, గుబిరే చంద్రం, సంగ రాయమల్లు, పొట్టపెల్లి ప్రభాకర్, బోనగం శంకర్, రొడ్డ ఐలయ్య, బిగుళ్ల రాజు, జేరిపోతుల మోహన్‌బాబు, లింగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొల్చారం, మే 29, ప్రభాతవార్త:**
కొల్చారం మండల ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు సమాచారం అందించారు. రేపు అనగా 30052026 తేదీన ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. 132/33కెవి కౌడిపల్లి సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులుచేపట్టనున్న నేపథ్యంలో 33/11కెవి జివి ఘనపూర్, రంగంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్‌సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు. అందువల్ల వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ కోరింది.

## లింగాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవం

**హత్నూర, మే 29, ప్రభాతవార్త:**
మండలంలోని లింగాపూర్ గ్రామంలో శిథిలావస్థకు గురైన అంగన్వాడీ కేంద్రానికి నిధులు మంజూరు చేసి పునర్ నిర్మించిన అంగన్వాడి భవనాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ చార్ల మణిదీప్ ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో ప్రీప్రైమరీ పాఠశాల కూడా మంజూరు చేయించామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డుసభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుసంఘం ధర్నా



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మే 29, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని డిసిఎంఎస్ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్‌చేస్తూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ, రైతులకు టోకెన్లు ఇచ్చి, లేబర్ లేదు అనే సాకుతో నాలుగు రోజులుగా కొనుగోళ్లు నిలిపివేశారని ఆరోపించారు. అదేవిధంగా కొంతమంది అధికారులు రాత్రివేళల్లో రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల ధాన్యాన్ని దొంగచాటుగా కొనుగోలుచేస్తూ సాధారణ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అధికారులపై జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యపై స్పందించిన డిప్యూటీ ఎమ్మార్వో జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. అధికారుల హామీమేరకు రైతులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రైతుసంఘం కార్యదర్శి రమేష్‌గౌడ్, సహాయ కార్యదర్శి భూషణం, రైతులు అంజయ్య, చాంద్ పాషా, వీరన్న, మల్లేశం, సురేష్, బసవరాజ్, మోహన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుపై బిఆర్ఎస్ నేతలఅవగాహన



అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, మే 29, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్‌పట్టణంలోని బిఆర్‌ఎస్‌నాయకులు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుజ్జిపు మచ్చేందర్ కార్యాలయంలో అన్ని మండలాల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో పార్టీ సభ్యత్వం విషయమై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించటం జరిగింది. సమావేశంలో భాగంగా పార్టీ అధిష్ఠానం నిర్ణయం ప్రకారం, వారుచెప్పిన కింది అంశాలను నాయకులతో చర్చించటం జరిగింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు భారీ సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించడం, యువత, మహిళలు కొత్త ఓటర్లను ఎక్కువగా పార్టీలో చేర్చుకోవడం, డిజిటల్ సభ్యత్వ విధానాన్ని అమలు చేసి ఆన్‌లైన్‌లో నమోదుసౌకర్యం కల్పించడం, ప్రతి నాయకుడికి, ప్రజాప్రతినిధికి సభ్యత్వలక్ష్యాలు ఇవ్వడం, క్రియాశీల కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇవ్వడం, సభ్యత్వ నమోదు ఆధారంగా భవిష్యత్ పార్టీ పదవులు, బాధ్యతలు నిర్ణయించడం, బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయడం, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు బీమా లేదా సంక్షేమ పథకాలపై చర్చించడం, సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని నాయకులకు తెలియపరచటం జరిగింది.

కార్యక్రమంలో తెలంగాణ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం మాజీసర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం, నాగలిగిద్ద మండల మాజీ వైస్ ఎంపిపి పండరియాదవ్, సంగారెడ్డి జిల్లా సగర సంఘం గౌరవ అధ్యక్షులు కృష్ణాపూర్ మాజీ ఎంపిటిసి అంజయ్యాసాగర్, మాజీ ఎంపిటిసి విజయ్, కృష్ణాపూర్ మాజీసర్పంచ్ కృష్ణారెడ్డి, దామరగిద్ద మాజీ సర్పంచ్ శంకర్‌సాగర్, గంగాపూర్ మాజీ సర్పంచ్ నారాయణసాగర్, సిర్గపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజుపటేల్, బోరంచ బిఆర్ఎస్ నాయకులు సిందోల్ సంగారెడ్డి, మార్డి బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కర్ణం రాజు, మోట్లకుంట నరసింహులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల రాములు, బెల్లాపూర్ బిఆర్ఎస్ నాయకులు బసవరాజుపటేల్, రామాగౌడ్, మేగతాండ నాయకులు ప్రహ్లాద్, నాయకులు సంతోష్‌పటేల్, మాజీ వార్డుమెంబర్ సాయిలు, యువ నాయకులు సందీప్, నమిల్ల హన్మండ్లు, మోహన్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవిపై ఆశతో విమర్శించడం సరికాదు

**కొండపాక, మే 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీలో కందూరి ఐలయ్య అభద్రత భావంలో ఉండి ఎదో పదవి కోసం ఆశపడుతూ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌పై అవాకులుచెవాకులు పేల్చుతున్నారని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకుడు ఎండి ముగ్దుమ్ తీవ్రస్థాయిలో ఐలయ్యపై మండిపడ్డారు. శుక్రవారం దుద్దెడలో వారు విలేకరులతో మాట్లాడుతూ పదవికోసం పగటికలలు కనవద్దని వారు హితబోధచేశారు. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీకోసం పనిచేసిన సీనియర్ నాయకులను కాదని తనకు ఏదో పదవి ఇస్తారని ఆశపడటం, చిల్లరమాటలు మాట్లాడటం వంటివి మానుకోమని సూచించారు. కార్యక్రమంలో కెమ్మసారం సంతోష్, చిక్కుడు సాయి కిరణ్, పబ్బోజు వినయ్, రోడ్డ రాజేందర్, యుగేందర్, రాజు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రేవంత్‌రెడ్డి సర్కార్ ధ్యేయం

**-రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బిఆర్ఎస్‌ది**
**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమామ్**



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మే 29, ప్రభాతవార్త:**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రైతులను అడ్డంపెట్టుకొని బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. బిఆర్ఎస్‌లో పనికిమాలిన నాయకులు సిఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌సర్కార్‌పై, సిఎం రేవంత్‌రెడ్డిపై అర్థంపర్థం లేకుండా ఆరోపణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు గాయజుద్దీన్, హర్షద్‌హుస్సేన్, మధు, రాజిరెడ్డి, ఫయాజ్, రవితేజ, నాని తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**కొల్చారం, మే 29, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల్ టాస్క్ ఫోర్స్ కమిటీ శుక్రవారం తనిఖీచేసింది. ఈకమిటీలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, సిఐ, ఎడిఎ సభ్యులుగా పాల్గొన్నారు. ఆగ్రోస్, దుర్గాభవాని, మల్లికార్జున ఫర్టిలైజర్స్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలు, సంబంధిత రిజిస్టర్లను కమిటీసభ్యులు పరిశీలించారు. ఈసందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైనవిత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించాలని డీలర్లకు సూచించారు. అలాగే ప్రతి డీలర్ రోజువారీ క్రయవిక్రయాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, స్టాక్ బోర్డులను వినియోగదారులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. అధికధరలకు విక్రయాలు నిర్వహించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ మాట్లాడుతూ నకిలీవిత్తనాల విక్రయాలు జరిపినట్లయితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**నంగునూర్, మే 29, ప్రభాతవార్త:**
మహిళలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని నంగునూర్ ఐకెపి కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల వారోత్సవాల్లో భాగంగా మహిళలకు మార్కెటింగ్ కమిషన్ రూ.2800786, బ్యాంకురుణాలు రూ.10900000 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. నంగునూర్‌లో రూ.50లక్షలతో మోడల్ గ్రామసంఘభవనం నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలపోచయ్య, తహశీల్దార్, ఎపిఎం శ్రీనివాస్, సిసిలు, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**చౌటకూరు, మే 29, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని ఆగ్రోస్ రైతుసేవాకేంద్రాలలో మండలంలోని ఆయా గ్రామాల రైతులకు శుక్రవారం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎఈఓ ప్రవీణ దత్తు, ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం నిర్వాహకులు రమేష్, గౌని కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామాగౌడ్, మొగులయ్య, రాజేష్ గౌడ్, కరుణాకర్, చక్రపాణి, డప్పు అశోక్, బాలరాజ్ పాల్గొన్నారు.

## అల్లిపూర్ 20వ వార్డులో బోరు మోటర్ బిగించండి

**-అధికారులకు కౌన్సిలర్ విజయరాజు వినతి**



చెడిపోయిన బోర్‌ను తీస్తున్న మున్సిపల్ సిబ్బంది

**జహీరాబాద్, మే 29, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు అల్లిపూర్ పరిధిలో 20రోజుల క్రితం అగస్టిన్ పాస్టర్ చర్చ్, వెంకటేశ్వర్ కాలనీ వద్ద గల మోటర్ కాలిపోయి చెడిపోయిన బోరు స్థానంలో కొత్త బోర్లు వెంటనే మున్సిపల్ అధికారులు బిగించి ప్రజలకు నీటిసమస్య లేకుండా చూడాలని కౌన్సిలర్ విజయరాజు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. కాలిపోయిన బోర్ మోటారును మున్సిపల్‌సిబ్బంది మరమ్మతుచేసి తీసుకొస్తామనివెళ్లి 15రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు మోటారును తీసుకువచ్చి బిగించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇదే విషయమై సమస్యను పరిష్కరించాలని వార్డ్ కౌన్సిలర్ విజయరాజు మున్సిపల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారులకు తెల్పగా చైర్మన్ ఆదేశాలిస్తేనే మోటర్ మరమ్మతులు చేస్తాము అని సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్ల పట్ల వివక్ష చూపకుండా చైర్మన్ అధికారులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**-ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



బీరప్ప దేవాలయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మే 29, ప్రభాతవార్త:**
ఇంద్రేశం మున్సిపల్‌పరిధిలోని పెద్దకంజర్లగ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం, శ్రీబీరప్పస్వామి దేవాలయాల నిర్మాణాలను సొంతనిధులతో అతిత్వరలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దకంజర్లగ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ప్రముఖులతో కలిసి ఆలయనిర్మాణాలను పరిశీలించారు. గతంలో ఆలయనిర్మాణాల కోసం 10లక్షల రూపాయల విరాళాలు అందించినట్లు తెలిపారు. మరోమూడునెలల్లో ఆలయనిర్మాణాలు పూర్తిచేసేలా 40లక్షల రూపాయల విరాళం అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్, మైనార్టీ ఫంక్షన్ హాల్స్ బ్యాలెన్స్ పనులు త్వరలోపూర్తిచేయనున్నట్లు తెలిపారు. చిన్నకంజర్ల రహదారినిసైతం విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలలో భక్తిభావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు, మసీదులు, ఆశీర్ఖానాలు, చర్చిలను సొంతనిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఐనోలు సమగ్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నామని ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలుగ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని, త్వరలో గ్రామంలో పర్యటించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమాబేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గ్రామ, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**నారాయణఖేడ్, మే 29, ప్రభాతవార్త:**
ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకుందామని టిపిటిఎఫ్ నాయకులు గోవింద్ అన్నారు. టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఎంఆర్‌సి నారాయణఖేడ్ జోన్ పరిధిలో నారాయణఖేడ్‌లో నిర్వహించి పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సభ్యులు, వివిధ స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబురావు, వెంకట్ రాథోడ్, ఆదమ్, కిషన్‌రావు, విఠల్, గోవింద్‌రావు, సాయిలు, పరశురాం, పుటాల శ్రీనివాస్, శంకర్‌రావు, కిష్టయ్య, దీపక్‌కుమార్, విజయ్‌కుమార్, విఠల్, సుకుమార్‌లు ఉన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ

**గుమ్మడిదల, మే 29, ప్రభాతవార్త:**
వానాకాలం-2026 సాగుకు సంబంధించి రైతులకు 50శాతం సబ్సిడీపై జీలుగవిత్తనాల(పచ్చిరొట్ట ఎరువు) పంపిణీ కార్యక్రమాన్ని గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘంవద్ద శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్, పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ సంధ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందజేశారు. విత్తనాలు కావలసిన రైతులు భూమి పాసుబుక్, ఆధార్ జిరాక్స్ ప్రతులతో వ్యవసాయ అధికారిని సంప్రతించి పర్మిట్ తీసుకుని పిఎసిఎస్ గుమ్మడిదల కార్యాలయంలో విత్తనాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో, తహసీల్దార్ పరమేశం, వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్‌లు సెక్రటరీ జె.లక్ష్మణ్, అనంతార సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మహమ్మద్ హుస్సేన్, వెంకట్రాంరెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

**-రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచన**



మనూర్‌లో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, మే 29, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తూ కొనుగోలు చేస్తోందని, రాజకీలయ లబ్ది కోసం ప్రతిపక్ష పార్టీలు (బిజెపి, బిఆర్ఎస్) నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురయ్యేలా చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లో కొనసాగుతున్న జొన్నల కొనుగోలుకేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కొనుగోలుకేంద్రంలో రైతులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని గుర్తుచేశారు. ప్రతిపక్ష నాయకులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను దగాచేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, సొసైటీచైర్మన్ శ్రీకాంత్, మాణిక్‌రావుపాటిల్, సచిన్, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ప్రారంభోత్సవంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్




సమావేశంలో మాట్లాడుతున్న వై.నరోత్తం దృశ్యం

**న్యాల్‌కల్, మే 29, ప్రభాతవార్త:**
న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన నూతన ఎస్టీ పాల్ మెథడిస్ట్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా పాల్గొనడం సామరస్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎస్.డిసౌజ్ థామస్, అనితాకుమారిడిసౌజ్, బస్వరాజ్‌పాటిల్, మాజీఎంపిటిసి శాంత కుమార్, ఎస్.గోపాల్, సర్పంచ్ బి.జార్జ్, సర్పంచ్ కాశినాథ్, స్వామిదాస్, చెంగల్ జైపాల్, బి.సతీష్, ఎ.ప్రవీణ్, ప్రభాకర్, మార్టిన్, విల్సన్, సూర్యప్రకాశ్, సంగప్ప, రాజు, పవన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల పంపిణీ షురూ

**మొగుడంపల్లి, మే 29, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయాగ్రామాల రైతులకు శుక్రవారం మండల కేంద్రమైన మొగుడంపల్లిలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీచేసే కార్యక్రమానికి సిడిసిచైర్మన్ ముబిన్, మండల వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సూద్, సర్పంచ్ రాజులు శ్రీకారంచుట్టారు. రైతులకు సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE : AT SANGAREDDY.**
**O.S.No. 68 OF 2026.**
Between:
**Praveen Kumar Rathod & others ...Plaintiff.**
AND
**1. The Tahsildar,** Ameenpur Mandal, Sangareddy District
**2. To Whom So ever It may Concern ...Defendants.**
To,
**To whom so ever it may concern.**
Take notice that, the plaintiffs filed the above suit vide O.S. No. 68 of 2026 to declare the plaintiffs are the legal heirs and family members of Late Pakira and Late Smt Bayamma against the defendants and the said case is posted to **15-06-2026 at 10.30 a.m.** for your appearance before the Hon'ble Principal District and Sessions Judge at Sangareddy as such if anybody have any bjection or right please appear on the above said date and time before the above said court. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.
**(A. M. Janardhan Goud)**
**(A. M. Vineeth Kumar Goud)**
**Advocates, Sangareddy**




## దోమల నివారణపై జిహెచ్ఎంసి అవగాహన

**జవహర్ నగర్, మే 29, ప్రభాత వార్త:** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో "ఫ్రైడేడ్రైడే" దోమల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్ చెన్నాపురంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ భాస్కర్, తిరుపతి రాజు, వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు శ్రీనివాస్, స్వామి, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

**-- తాండూరులో యూత్ కాంగ్రెస్ నేతల నిరసన**



నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు

**తాండూరు, మే 29, ప్రభాతవార్త :** కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని యూత్ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఇందిరాచౌక్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ అధ్యక్షులు తుపాకుల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమేర్ అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజీల్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, అనిల్, సుధాకర్, సతీష్, మహేష్, సందీప్ రెడ్డి, శ్రీహరి, మాణిక్, రఫీక్, నవీన్, జగదీష్, తేజ, సునీల్, రామకృష్ణ, సురేష్, సుధీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత పొగాకుకు దూరంగా ఉండాలి




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి చంద్రకళ

**కీసర, మే29, ప్రభాతవార్త:** యువత పొగాకుకు దూరంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి చంద్రకళ అన్నారు. శుక్రవారం కీసర సర్కిల్ 1 పరిధిలోని కీసరలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు, పిల్లలు, మహిళలు వికలాంగులు, వయోవృద్ధులు ఎవ్వరు మత్తుపదార్ధాలకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. చిన్న వయస్సులో కొంతమంది యువకులు, విద్యార్ధులు మత్తుపదార్ధాల బారిన పడుతుండటం బాధాకరమన్నారు. కష్టపడి చదివి ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్ధులు ఈ మధ్యకాలంలో మత్తు పదార్ధాల బారిన పడటం శోచనీయమన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కూడా ఉంటుందని గుర్తు చేశారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారిన పడినవారు బయట పడటం అంత తేలికైన విషయం కాదని జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే వదిలేయాలని సూచించారు. మంచి స్నేహితుల తో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు. ధ్యానం, యోగా వంటివి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మంజులరెడ్డి, ఆశ కార్య కర్తలు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం

**జిల్లెడు చౌదరిగూడ, మే 29, (ప్రభాతవార్త):** జిల్లేడు చౌదరిగుడా



పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేకర్

మండల పరిధిలోని ఎదిర గ్రామంలో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పరిష్కరించారు. గ్రామంలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెల్లడంతో వెంటనె స్పందించిన ఆయన నీటి సమస్య పరిష్కారం కోసం కిలోమీటరు పైప్‌లైన్‌కు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్బంగా పైప్‌లైన్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగిన వెంటనే అవసరాన్ని తీర్చి గ్రామ స్తుల ఇబ్బందులు నివారించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల విజయలక్ష్మి, డిప్యూటీ సర్పంచ్ గొడుగుని పల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కని రవికుమార్, , దామోదర్ రెడ్డి, జాంగిర్, సుధాకర్ గౌడ్, చక్కని భీమ్ రాజ్, పాపయ్య, వార్డు సభ్యుడు బుడమోల కృష్ణయ్య, రాపోలు రాములు, మొగులయ్య, బైండ్ల బాలరాజ్, మురుగని రాములు, చౌడాపూర్ మల్లయ్య, ఎండి చాంద్ పాషా, వడ్డే గోపాల్, నరేష్, సురేష్, కావాలి నర్సింలు, రిషి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంస్థాగత నిర్మాణంపై చర్చ

**షాద్‌నగర్, మే 29, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా బిజెపి "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన రెండవ రోజు ప్రగతి రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌతమ్ రావు గారు పార్టీ సంస్తాగత నిర్మాణము పై పలు అంశాలు చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం

**కేశంపేట, మే 29, ప్రభాత వార్త:**




విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి శ్రీహరి ,ఎమ్మెల్యే వీర్లపల్లి

కేశంపేట మండల కేంద్రంలోని ఎడిట్ జోన్ ప్రాథమిక పాఠ శాలలో ఫుట్బాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన విజేతలకు ఆయన చేతుల మీదులుగా బహుమతులు మరియు ప్రశాంత పత్రాలను అందిం చారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యతోపాటు క్రీడల పట్ల అవగాహన ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి క్రీడాకారులు సద్వినియోగించుకొని జిల్లా రాష్ట్రస్థాయి నేషనల్ స్థాయికి చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పిస్తుందని నిరుపేదలైన విద్యార్థులకు అనేక రకాల మోలిక సదుపాయాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో వచ్చి బైక్‌ను ఢీకొట్టిన కారు



**ధారూర్, మే 29, ప్రభాత వార్త:** మండల పరిధిలోని ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన ఒక కారు మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ మండల పరిధిలోని కుక్కింద జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సమీపంలో ధర్మాపూర్ వైపు నుంచి పల్సర్ బైక్(టీ ఎస్ 34 ఫ్ 9115)పై వెళ్తున్న దోర్నాల్ గ్రామానికి చెందిన మహేష్, అస్లాం, ప్రవీణ్ అనే ముగ్గురు యువకులను, అన్నాసాగర్ నుండి వికారాబాద్ వైపు అతివేగంతో దూసుకొచ్చిన స్విఫ్ట్ డిజైర్(టీ ఎస్ 34 కె 5694)కారు బలంగా ఢీకొట్టింది. కోటపల్లి మండలం అన్నాసాగర్‌కు చెందిన జక్కపల్లి సందీప్ అనే వ్యక్తి ఈ కారును నడుపుతున్నట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన బాటసారులు వెంటనే స్పందించి, అత్యవసర చికిత్స వాహనం సహాయంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి విచారించారు. అయితే ఈ ప్రమాదంపై స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వివరణ కోరగా, బాధితుల నుండి తమకు ఇప్పటివరకు ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఒకటి పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు .

# చందాలతో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను నిర్మించిన గ్రామస్తులు



కండ్లకోయలో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను నిర్మిస్తున్న నాయకులు

**మేడ్చల్, మే 29, ప్రభాతవార్త :** నెలల తరబడి డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న కండ్లకోయ గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు స్వయంగా చందాలు సేకరించి డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పునర్నిర్మించుకున్నారు. గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధికండ్లకోయ గ్రామంలోని మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వెనుక ప్రాంతంలో ఉన్న ప్రధాన డ్రైనేజీమ్యాన్‌హోల్ గత ఆరు నెలలుగా మూసుకుపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ దుర్గంధంగా మారింది. సమస్య కారణంగా దుర్వాసన, దోమల బెడద పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సమస్యను పరిష్కరించుకునేందుకు గ్రామస్తులు, స్థానిక నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. చందాలు సేకరించి డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పూర్తిగా శుభ్రపరచడమే కాకుండా దెబ్బతిన్న భాగాలను మరమ్మత్తులు చేసి పునర్నిర్మించారు. గ్రామస్తుల శ్రమదానం, స్థానిక నాయకుల సహకారంతో చేపట్టిన ఈ పనుల ద్వారా డ్రైనేజీ నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. దీంతో నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన సమస్యను సైతం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే తమ సొంత నిధులతో మ్యాన్‌హోల్‌ను పునర్ని ర్మించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కండ్లకోయ గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకుడు ఎస్. రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హరికృష్ణ, ప్రవీణ్ మహేందర్, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రెండోసారి పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తలకొండపల్లి ,మే 29, ప్రభాత వార్త:**



పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్ కేశవరెడ్డి

తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో శుక్రవారం నాడు పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పునప్రారంభించారు. గత ఏప్రిల్ నెలలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా పడకల్లో ప్రారంభించినప్పటికీ గత రెండు మూడు రోజులకే కొనుగోలు కేంద్రాన్ని మూసివేశారు. దాంతో ఇక్కడ రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి రైతుల పరిస్థితిని వివరించారు. రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోని పరిసర గ్రామాలలో పొద్దు తిరుగుడు పంటను రైతులు అధికంగా పండిస్తున్నారని రైతుల మేలు కోసం కేంద్రాన్ని మళ్లీ ప్రారంభించాలని కోరడంతో అధికారుల నాయకుల సూచన మేరకు శుక్రవారం సింగల్ విండో చైర్మన్ గట్లకేశవరెడ్డి రెండవసారి ప్రొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగల్ పిండ చైర్మన్ గట్ల కేశవరెడ్డి మాజీ సర్పంచ్ రాములు మాజీ ఎంపిటిసి జో రమేష్, లట్టుపల్లి రమాదేవి స్వామి చెన్నయ్య మల్లేష్ జితేందర్ రెడ్డి తదితరులున్నారు.

## హైదరాబాదులో ఆంధ్రుల విగ్రహాలు తొలగించాలి

**జెఎసి విద్యార్థి సేన అధ్యక్షుడు టికె శివప్రసాద్ ఆగ్రహం**

**షాద్‌నగర్, మే 29, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా సకల జనులు ఏకమై, ఎంతోమంది ప్రాణాలు అర్పించి సాధించిన తెలంగాణ స్వార్థపరుల కుట్రలతో వచ్చింది అంటూ తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆరోపించడం అత్యంత దారుణమని ఓయూ జేఏసీ విద్యార్థి సేన అధ్యక్షుడు టీకే శివప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మహానాడులో మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకృష్ణ కమిటీ షాద్ నగర్ వెళితే తెలంగాణ వద్దు అని లేఖ రాసిచ్చిన ఘనుడు మాజీ ఎమ్మెల్యే అని విమర్శించారు. అప్పుడు చంద్రబాబు ఈయన కోసం ప్రత్యేకంగా శాలరీ ప్రవేశపెడితే ఇప్పటిదాకా దాని మీద బతుకుతున్నాడని ఆరోపించారు.

పొలిట్ బ్యూరో సభ్యుడు, రాష్ట్ర అధ్యక్షులు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే తన స్వగ్రామంలో పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిని నిలబెడితే 50 ఓట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ స్వార్థపూరిత నాయకులతో వచ్చిందని మాజీ ఎమ్మెల్యే అంటున్నారని, ఎవరు స్వార్థపరులు.. కొండా లక్ష్మణ్ బాపూజీ, కాళోజీ, ఆచార్య జయశంకర్లు స్వార్థపరులా..? తెలంగాణ కోసం ఎంతో మంది యువకులు తమ ప్రాణాలను అర్పించారు.. వాళ్లు స్వార్థపరులా..? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ లక్ష్యంగా ఓయూ జేఏసీగా ఏర్పడి ప్రాణాలకు తెగించి పోరాడిన విద్యార్థులు స్వార్థపరులు అవుతారా.. మాజీ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పరువును ఆంధ్రోళ్ల దగ్గర తాకట్టుపెట్టే పనులను మానుకోవాలని హితువు పలికారు. ఎందరో పోరాటం చేసిన ఫలితంగా 13 ఏళ్ల కింద తెలంగాణ వచ్చిందని, కానీ నేటికీ తెలంగాణ వ్యతిరేక శక్తుల ఆనవాళ్లు ఇక్కడ కనిపించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నడిబొట్టున ఎన్టీఆర్ విగ్రహం ఎందుకు..? తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో అమీర్పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కారణం ఏమిటో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని వై జేఏసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు టికె శివప్రసాద్ ప్రశ్నించారు. ఇది తెలంగాణ అమరవీరులను అవమానపరచడమేనని ఆయన అన్నారు.

విగ్రహాలు పెట్టదలుచుకుంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, కాళోజీ, జయశంకర్ లాంటి వాళ్ల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇది తెలంగాణ విలువలను ఆంధ్రుల ముందు తాకట్టు పెట్టడమేనని పేర్కొన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక రైతులు అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రుల విగ్రహాలు పెట్టి నవ్వుకుంటున్నారని పెద్దవా చేశారు. వెంటనే తెలంగాణ నుంచి ఆంధ్ర వాళ్ళ విగ్రహాలను తొలగించాలని ఓయూ జేఏసీ విద్యార్థి సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేదంటే మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమించి కామే ఆ విగ్రహాలను తొలగించి కృష్ణ నదిలో పారవేస్తామని, నేరుగా అవి అమరావతికి చేరుకుంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ పరువుకు ఎవరు భంగం కలిగించిన సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లు వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎంపిడిఓ రామకృష్ణ నాయక్**

**కుల్కచర్ల, మే, 29 ప్రభాతవార్త:** ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లు వేగావంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామ రైతు వేదికలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లనుసర్పంచ్ చంద్రభూపాల్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఇంకుడు గుంతలు పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంపిడిఒ

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

**సర్పంచ్ నరసిహులు యాదవ్**

**కుల్కచర్ల, మే, 29 ప్రభాతవార్త:** మురుగునీటికి కోసం ప్రతి ఇంటికి ఇంకుడుగు గుంత తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, సర్పంచ్ నరసిహులు యాదవ్, పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోనిరాంరెడ్డిపల్లి గ్రామంలో మురుగునీటిని పరిశీలించారు. అనంతరం ఇంకడు గుంతల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షపు నీటిని మురునీరుని ఒడిసిపట్టి, భూగర్బ జలాలను పెంపొందించడానికి ప్రతి ఇంటికిఇంకుడు గుంత తప్పనిసరి అన్ని సూచించారు. ఇళ్ల నిర్మాణ అనుమతుల కోసం ఇంకుడు గుంతలు ఉండడం అత్యవసరమని అన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



రాంపూర్‌లో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి

## రైతుల దగ్గర మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**తలకొండపల్లి ,మే 29, ప్రభాత వార్త:**

రంగారెడ్డి జిల్లాలోని రైతుల దగ్గర ఉన్న మొత్తం వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంత మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, మాడుగుల ఆమనగల్ మండలాల్లో నీ ఆయా గ్రామాల రైతుల వద్దకు వెళ్లి వరి ధాన్యాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రైతు నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తున్నామని తెలుపుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు మూసివేశారని ఆయన విమర్శించారు. తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి రాంపూర్ వెల్జాల్ గ్రామాల్లో రైతులతో ఆయన ముచ్చటించారు. అనంతరం కొంతమంది రైతులతో సభ్యత కార్యక్రమం పూర్తిచేసి రైతులను నిర్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపూర్ గ్రామంలో ఒక వారం రోజులుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గత మూడు రోజులుగా కొనుగోలు కేంద్రాన్ని మూసివేశారని, దాంతో వరి ధాన్యాన్ని కళ్ళల్లో ఎండబోసి రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులందరికీ డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ దమన నీతిని ఎండగడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి, రెడ్డి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న హరి మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు విజయ్, నరేందర్ రెడ్డి, ప్రసాద్, రామచందర్ ,తో పాటు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యురాలు భర్తకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి ,మే 29, ప్రభాత వార్త:**

తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు బొచ్చుపల్లి లక్ష్మీ మ్రదేవి భర్త వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వెంకటయ్యను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యక్తిగతంగా చికిత్స కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ఎండలుతీవ్రంగా మండుతున్నాయని ప్రజలందరూ ఆరోగ్య పరిస్థితుల్లో నిష్ట ఉదయం వేళలోనే పనులకు వెళ్లాలని మధ్యాహ్నం సమయంలో ఇట్టి పరిస్థితుల్లో బయటికి వెళ్లకూడదని ఆయన సూచించారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు బయట తిరగకుండా జాగ్రత్త తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య వార్డు సభ్యులు బాచుపల్లి లక్ష్మీ మ్రదేవి రాములు చెన్నయ్య రబ్బాని ప్రసాద్ ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య వార్డు సభ్యులు బాచుపల్లి లక్ష్మీ మ్రదేవి రాములు చెన్నయ్య రబ్బాని ప్రసాద్ తదితరులున్నారు.

## బుక్కీపరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**తలకొండపల్లి ,మే 29, ప్రభాత వార్త:**

రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న బుక్కీపరుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కలకొండపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు తలకొండపల్లి మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా బుక్ కీపరులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆయా గ్రామాలలోని బుక్కీపరులందరూ సమస్యల పరిష్కారంకొరకు శాంతియుతంగా తమ డిమాండ్ల సాధన కొరకు ధర్నా నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఎంతోమంది ఆయా గ్రామాల్లో నిరుపేదలైనా బుక్కీపరులో తమ సమస్యలపై ప్రభుత్వానికి వెలిబుచ్చే విధంగా సోమబాట పట్టిన పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బుక్కీపరుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, ఉద్యోగులకు లభించే విధంగా బుక్కీపరులకు బెనిఫిట్స్ అందజేయాలని, వారికి సరిపోను కనీస వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్, రాంపూర్ సర్పంచి వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ వెంకట్రావుపేట సర్పంచ్ ఇమ్మడి మహేష్‌తోపాటు ఆయా గ్రామాల బుక్కీపరులు తదితరులు ఉన్నారు.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగపరుచుకోవాలి

**తలకొండపల్లి ,మే 29, ప్రభాత వార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని అన్నారు. శుక్రవారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలోని ఆగ్రో సేవా రైతు కేంద్రంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శేఖర్ యాదవ్‌తో కలిసి రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువులు అయినా జనుము, జిలుగు విత్తనాలను సబ్సిడీపై అందజేశారు.

50 సబ్సిడీపై జనుము 40 కిలోల బ్యాంకు 7775, జిలుగు విత్తనం క్వింటాల్కు సబ్సిడీపై 8175 రూపాయలు చొప్పున కావలసిన రైతులు చెల్లించి తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా రేణుక చక్రవర్తిని మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలలో అధికంగా రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు క్షీణిస్తున్నాయన్నారు. దానికి ప్రత్యామ్నాయంగా ఈ పచ్చి రొట్టె ఎరువులు అయినా జనుము, జిలుగు వాడకం ద్వారా నేలలో జరిగి తీవ్ర సైనిక చర్యలు జరుగుతుందని, కలుపు మొక్కల పెరుగుదలను కూడా నియంత్రిస్తుందని అందువల్ల రైతులు ఈ సబ్సిడీ విత్తనాల అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్, ఏఈవోలు శ్రీనాథ్ లలిత సుస్మిత రైతులు తదితరులు ఉన్నారు.

## రుణాలు తీసుకొని అభివృద్ధి చెందండి!

**కొందుర్గ్, మె 29, ప్రభాతవార్త:** మండల మహిళా సమైక్య ద్వారా బ్యాంకు సహకారంతో రుణాలు తీసుకొని మహాలక్ష్మి సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ గణపతి కోరారు.

ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లో లోన్ మేళా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీడీవో గణపతి ఏ. పి. ఎం హరిలాల్ తో కలిసి బ్యాంకు లీకేజీ ద్వారా 44 సంఘాలకు గాను మూడు కోట్ల 30 లక్షల జంబో చెక్కు, సీఎం కింద నాలుగు విఓ లకు 10 లక్షల రూపాయల చెక్కులను ఇచ్చి లోన్ మేళా ఉత్సవాల సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ చిన్న సంఘాలు ఈ రుణాలను తీసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలని అప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మండల సమాఖ్య సిబ్బంది, గ్రామాల బుక్ నిర్వాహకులు, మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కుల్కచర్ల, మే, 29 ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని బిఆర్ఎస్ నియర్ నాయకులు వెంకటేష్ అన్నారు. మండల ఘణపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ల్యాగల భీమమ్మ ఆనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసున్నబిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకులతో కలిసి భీమమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కటుంబాని పరమర్శిచించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయం చేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ నియర్ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ.. నిరుపేదలను అదుకోవడమే తమ లక్ష్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.